క్లుప్తంగా

శాకంబరీ అమ్మవారిగా కొండాలమ్మ తల్లి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని గ్రామ దేవత కొండాలమ్మ తల్లి శుక్రవారం ఆషాడ మాసం సందర్భంగా శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో విశేషంగా అలకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తాం



తణుకులో విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు అన్ని విధాలా కృషిచేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో ఎస్సీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కావాల్సిన సౌకర్యాలను నేరుగా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నత్తా కృష్ణవేణి, పొట్ల సురేష్, జంగం ఆనంద్‌కుమార్, మురాల సుధాకర్, పెరుమాల రాజేష్, గంజి సతీష్, కుడుపూడి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

తణుకు అర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం తణుకు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక జెడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రాంతంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. 11 గంటలకు ఇరగవరం మండలం కొత్తపాడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి పేదలకు దుప్పట్లు పంపిణీ, మధ్యాహ్నం 12 గంటలకు తణుకు సంధ్యా జ్యోతి వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమాల్లో మంత్రి కారుమూరి స్వయంగా పాల్గొంటారని తెలిపారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధించాలి

తాడేపల్లిగూడెం రూరల్: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధించాలని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని నీలాద్రిపురం పంచాయతీ పరిధి కృష్ణాపురం, కొత్తూరు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ 29వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తణుకు: ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక డీవైఈవో కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ బడి.. సౌకర్యాల ఒడి



ఇరగవరంలో అమ్మ ఒడి చెక్కును అందజేస్తున్న మంత్రి కారుమూరి



అత్తిలిలో అమ్మ ఒడి కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

ఇరగవరం: పేద విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన ఉన్నత విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇరగవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో అమ్మ ఒడి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను బడికి పంపడమే బాధ్యతగా తీసుకుంటే చాలు.మిగిలిన సౌకర్యాలన్నీ ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ బడుల్లో చదివే విద్యార్థులకు అమ్మఒడి పథకం ద్వారా రూ.15లు అందజేస్తున్నామన్నారు. మనబడి నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు ఉన్నతస్థాయి ప్రమాణాలను అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబంలో అన్నగా, తమ్ముడిగా, కొడుకుగా, చిన్నారులకు మావయ్యగా పెనవేసుకుపోయిన వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు సీఎం జగన్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, జెడ్పీటీసీ పంపన అంజిబాబు, ఎంపీపీ అలివేలు మంగతాయారు, కె ఇల్లిందలపర్రు, ఇరగవరం సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకుల శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ సుబ్బరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమమే లక్ష్యం

మంత్రి కొట్టు సత్యనారాయణ



కొండేపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: గడపగడపకూ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం బి.కొండేపాడులో గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందన్నారు. గత ప్రభుత్వం టీడీపీ పాలనలో రైతులు, మహిళలు తీవ్రంగా నష్టపోయారని ఆ పాలన చీకటి మయమని ఆరోపించారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కుతూ గ్రామాల అభివృద్ధి నే మరిచారన్నారు. అభివృద్ధి చేసిన పార్టీగా వైఎస్సార్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత ఉందన్నారు. జగనన్న అభివృద్ధికి మరో సారి ప్రజలు పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా దానయ్య, ఎంపీటీసీ సభ్యులు దేవర శెట్టి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలా గణపతి, సొసైటీ నాయకులు దేవరశెట్టి రాంబాబు. పార్టీ నాయకులు మద్రే కృష్ణమూర్తి వద్రే శివరామకృష్ణ, పంపన రాంబాబు, గూడూరి సూర్యనారాయణ, కార్యదర్శి శ్రీ రంగ, పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాసరావు, ఎంపీపీ దాసరి హైమావతి, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మార్ల పూడి సరోజిని, గుండుమోగుల సాంబయ్య, మైలవరపు పెదబాబు, కోరిమిల్లి సొసైటీ అధ్యక్షుడు చుండూరి సర్వేశ్వరరావు, చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు చల్లా లింగమూర్తి, పబ్బా రామారావు, చల్లా కుమారస్వామి, రావిపాడు సొసైటీ అధ్యక్షుడు దేవ వెంకటరమణ, ములగాల రామసత్యనారాయణ, వల్లూరి బ్రహ్మానందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి

కారుమూరి నాగేశ్వరరావు



తణుకు 13వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 13వ వార్డులో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కారుమూరి పాల్గొని మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణలో ప్రజలంతా ఎదురొచ్చి మరీ ముఖ్యమంత్రిగా మరలా జగన్‌మోహన్‌రెడ్డినే ఎన్నుకుంటామని చెబుతుంటే ఆయన కొలువులో మంత్రిగా ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా అందిస్తున్న వైనాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి వర్గాలు అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెనతోపాటు జగనన్న గోరుముద్ద కార్యక్రమాలు అమలవుతున్న తీరుపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి, ఏఈ రామకిషోర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, నత్తా కృష్ణవేణి, మురాల సుధాకర్, పెరుమాల రాజేష్, పొట్ల సురేష్, జంగం ఆనంద్ కుమార్, యిండుగపల్లి బలరామకృష్ణ నూకల కనకదుర్గ, సచివాలయ సెక్రటరీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు రామచంద్రపురంలో గడపగడపకు కార్యక్రమం

పెంటపాడు: మండలంలోని రామచంద్రపురం గ్రామంలో శనివారం సాయంత్రం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, పార్టీ నాయకులు చల్లా లింగమూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని కోరారు.

బలుసులమ్మ ఆలయం వద్ద భారీ అన్నసమారాధన

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆషాఢ మాసం సందర్భంగా పట్టణ ఇలవేల్పు బలుసులమ్మ తల్లి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నసమా రాధన నిర్వహించారు. తొలుత అమ్మవారి ఆలయంలో విశేష పూజ లు జరిగాయి. ఆలయకమిటీ చైర్మ న్ కొట్టు అంజిబాబు, సభ్యులు వట్టిప్రోలు రాము, పెదప్రోలు భాస్కర్ తదితరులు పర్యవేక్షించా రు. అన్నసమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని క్లబ్ హాల్‌లో శుక్రవారం పేద విద్యార్థికి విద్య నిమిత్తం రూ. 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ మదన్‌మోహన్ అగర్వాల్, పేరిచర్ల మురళీకృష్ణంరాజు, సన్నిధి సూర్యనారాయణ మూర్తి, వంగపండు రామ మోహన్, చెన్నం జగదీష్, ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.